నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

బుధవారం 25 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 25, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES



ఆవునూరి రమాకాంత్ రావుకు గులాబీ కండువా కప్పిన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు. చిత్రంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, టీడీటీడీసీ చైర్మన్ ప్రవీణ్, పార్టీ జిల్లాధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు చక్రపాణి, సీనియర్ నాయకుడు చీటి నర్సింగరావు

## బండిని నమ్మితే నట్టేట ముంచిండు

- ఇన్నేండ్లుగా కష్టపడితే మాకిచ్చే గౌరవం ఇదేనా..? • అన్యాయం జరిగినా నోరుమెదుపుతలేడు • స్థానిక నాయకులు, కార్యకర్తలతో చర్చించకుండా టికెట్ల కేటాయింపా? • నర్సంపేటకు చెందిన రాణిరుద్రమకు టికెట్ ఎట్ల ఇస్తరు?
- పార్టీలో అంతా ఒంటెద్దు పోకడే • పైకి కనబడేది సిద్ధాంతం.. లోపలంతా గ్రూపు రాజకీయాలే • బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి రమాకాంత్ ఫైర్
- పార్టీకి, కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా.. బీఆర్‌ఎస్‌లో చేరిక

..2లో



కథలాపూర్‌లో వృద్ధులతో మాట్లాడుతున్న ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

## కాంగ్రెస్ వస్తే మళ్లీ అంధకారమే

..2లో

- వ్యవసాయానికి 3గంటల కరెంటే అంటున్నరు
- వాళ్లను నమ్మితే రాత్రిపూట లైట్లు పట్టుకొని బాయికాడికి పోయే రోజులొస్తయి
- బీఆర్‌ఎస్ పాలనే మనకు శ్రీరామరక్ష
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి వినోద్‌కుమార్
- కథలాపూర్‌లో ప్రచారం





# గుండెగుండెలో గులాబీ

### బీఆర్‌ఎస్‌కు చెక్కుచెదరని ప్రజాదరణ

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో బీఆర్‌ఎస్ గడపగడపకూ చేరువైంది. నాటి ఉద్యమం నుంచి నేటి బంగారు తెలంగాణ దాకా గుండెగుండెనూ తాకింది. అందుకే ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఆది నుంచీ అధినేత కేసీఆర్‌కు జై కొడుతున్నది. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుండగా, ఈ రెండు ఎన్నికలను పరిశీలిస్తే.. ప్రజాదరణ ఎంతగా ఉన్నదో అర్థమవుతున్నది. ఇదే సమయంలో గులాబీ పార్టీని ఓడించేందుకు ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ వివిధ పార్టీలతో జతకట్టినా ప్రజలు దూరం పెడుతూనే ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. హస్తం పార్టీకి ప్రజల మద్దతు అంతంతే ఉండగా, కమలం పార్టీని మాత్రం దాదాపు కనుమరుగు చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే.. 2018 – 2023 మధ్య ప్రతి నియోజకవర్గంలోనూ అంచనాలకు మించి అభివృద్ధి జరిగిందని, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాయని, అందుకే గతం కన్నా ఈ సారి అదనపు మద్దతు పెరుగుతుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోకు ఊహించని స్పందన వస్తుండగా, అనుకున్న ప్రకారం ఓట్లు వస్తే బీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లాలో మరో రికార్డును సొంతం చేసుకుంటుందని చెబుతున్నారు.

**- కరీంనగర్, అక్టోబర్ 24**
**(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

- ఏయేటికాయేడు పెరుగుతున్న మద్దతు
- 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పుతో స్పష్టం
- అందుకో లేనంత దూరంలో బీజేపీ, కాంగ్రెస్
- ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆ పార్టీలను దూరం కొట్టిన ప్రజలు
- గడపగడపకూ చేరువైన గులాబీ పార్టీ
- గడిచిన ఐదేండ్లలో ఊహించని ప్రగతి
- కండ్లముందే అభివృద్ధి, సంక్షేమం
- ఇటీవలి మ్యానిఫెస్టోపై జోరుగా చర్చ
- ఈసారి మరింత మద్దతు పెరుగుతుందనే అంచనాలు
- ప్రగతి ఫలాలు కారుకు కలిసి వస్తాయంటున్న రాజకీయ విశ్లేషకులు

..మధ్యపేజీలో

## జిల్లాకు కేంద్ర సాయుధ బలగాలు

..8లో

## అంబరాన్నంటిన దసరా సంబురాలు

..లోపలిపేజీల్లో

- భక్తిశ్రద్ధలతో శమీపూజలు • ఆకట్టుకున్న 'రామ్‌లీల'
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు
- అంతటా వాహన, ఆయుధ పూజలు

దసరా సంబురాలు అంబరాన్నంటాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో ఘనంగా జరిగాయి. సోమవారం పెద్ద ఎత్తున జరగ్గా, సాయంత్రం 'రామ్‌లీల'కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయుధ, వాహన పూజలు, దర్శనాలతో దేవాలయాలు కిటకిటలాడాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మార్క్‌ఫెడ్ మైదానంలో మంత్రి గంగుల కమలాకర్, గోదావరిఖనిలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి.. కరీంనగర్‌లోని శ్రీపురం కాలనీలో రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్‌తో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఆయాచోట్ల ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎమ్మెల్సీలు, జడ్పీ అధ్యక్షులు పాల్గొన్నారు. అంతా మంచే జరగాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని దుర్గాదేవిని వేడుకున్నారు.

***- వేములవాడ టౌన్, అక్టోబర్ 24***



వేములవాడ టౌన్: ఆలయం ఎదుట పెద్దసేవపై ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

## అభివృద్ధిని చూసి ఓటేయండి

- మానకొండూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- జంగారెడ్డిపల్లిలో ప్రచారం

..8లో

ఇల్లంతకుంట : జంగిరెడ్డిపల్లిలో వృద్ధురాలితో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి

